

అజ్మీరా తండాలో ప్రచారం చేస్తున్న యాదగిరిరెడ్డి

## బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలి

నర్సింహులపేట, నవంబర్ 16: బీఆర్‌ఎస్‌కు అండగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని పార్టీ నాయకుడు టేకుల యాదగిరెడ్డి కోరారు. గురువారం మండలంలోని అజ్మీరాతండా, జగ్గతండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వలస వచ్చిన నాయకులు లేనిపోని మాటలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తారని, వారిని నమ్మవద్దన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కేసీఆర్ సీఎంను చేయాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే, పంటలు సస్యశ్యామలంగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచులు లక్ష్మీ, హోళి, నాయకి, వీరన్న, సర్వర్‌పాషా, వీరస్వామి, లింగ్యా, నెహ్రూనాయక్, శంకర్, శ్రీను, వంశీ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



జగ్గతండాలో బీఆర్‌ఎస్‌కు మద్దతు పలుకుతున్న నాయకులు, ప్రజలు

## ఘనంగా బాలల దినోత్సవం

కురవి, నవంబర్ 16: మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు.

## తొడేళ్ల గూడెంలో మద్యం బాటిళ్లు స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 16: మండల పరిధి తొడేళ్లగూడెంలోని ఓ బెల్టు షాపుపై గురువారం పోలీసులు దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పీ కళ్యాణి బెల్టు షాపులో 65 క్వాటర్ మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 12,870 ఉంటుందని, ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు బలపాల విద్యార్థులు

కురవి, నవంబర్ 16: రాష్ట్ర స్థాయి అండర్–14 విభాగంలో ఫుట్‌బాల్ పోటీలకు బలపాల ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం నర్సింహారెడ్డి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఎంపికైన విద్యార్థులు రొయ్యల రాహుల్, బత్తుల లెనిన్, కాసాని ఉదయ్, ప్రభు కిరణ్, పీఈటీ రవికుమార్‌ను అభినందించారు. ఈనెల 9న డోర్నకల్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి పోటీల్లో వీరు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపారని, 17వ తేదీ నుంచి గద్వాలలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## చెక్‌పోస్ట్ వద్ద నగదు స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 16: డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద గురువారం నగదు స్వాధీనం చేసుకున్నారు. కారేపల్లి మండలం చీమలపాడు గ్రామానికి చెందిన భూక్యా శోభన్ మహబూబాబాద్ నుంచి బొలెరో వాహనంలో వస్తుండగా చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేశారు. అందులో రూ.1.40లక్షలను గుర్తించి, నగదుకు సంబంధించి ఎలాంటి బిల్లులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు చెక్‌పోస్టు సిబ్బంది తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

నర్సింహులపేట, నవంబర్ 16: ఓటుహక్కు ఆయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఎంపీడీవో భారతి సూచించారు. గురువారం మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని, దానిపై అవగాహన ఉండి తప్పకుండా ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం వీరన్న, భీముడు, సీసీలు, మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో భారతి

# సంక్షేమ పథకాల అమలులో బీఆర్‌ఎస్ నంబర్ వన్

- అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం
- అభివృద్ధి, సంక్షేమమే శ్రీరామరక్ష
- కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, నవంబర్ 16: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నదని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. గురువారం ఒకటో వార్డు అంబేద్కర్ నగర్‌లో కౌన్సిలర్ కొండేటి హేమా చంద్రశేఖర్‌తో కలిసి గడప గడపకూ వెళ్లి ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందిందని, డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పదేళ్లుగా రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామ రక్ష అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్కల శంకర్, కొత్తపల్లి నర్సింగ్, బండారి శ్రీను, దుప్పటి శ్రీను, సునీల్, సందీప్, వెంకటమ్మ పాల్గొన్నారు. అనంతరం 13వ వార్డు బొక్కల కొట్టులో కౌన్సిలర్ పోటు జనార్దన్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యా నాయక్‌ను గెలిపించాలన్నారు. ప్రచారంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అజిత్ మియా, నాయకులు లింగస్వామి, వీరభద్రం, మల్లేశం, రాంబాబు, గౌస్ పాషా, మత్తయ్య, మోహన్ రావు పాల్గొన్నారు.



ఉయ్యాలవాడలో మ్యానిఫెస్టో పత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ మల్లికార్జున్

**సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి: ఎంపీటీసీ**

రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌తోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందాయని ఉయ్యాలవాడ ఎంపీటీసీ మల్లికార్జున్ అన్నారు. గురువారం గ్రామంలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలను సీఎం కేసీఆర్ అందించారని కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నున్న జయలక్ష్మి, పీపీఎస్ డైరెక్టర్ చిక్కా సత్యనారాయణ, చంద్రం, అంజి, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హ్యాట్రిక్ విజయం ఖాయం**

అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని మన్నెగూడెం పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మదరావు అన్నారు. గురువారం తొడేళ్ల గూడెం గ్రామంలో మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేశారని, పీఏసీఎస్ ద్వారా సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల అంజయ్య, మండల కోఆప్షన్ షేక్ లాలూమియా, పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీను, నాయకుడు తాళ్లూరి సతీశ్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న



తొడేళ్లగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

# మైనార్టీల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం



మైనార్టీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న షాహెద

మరిపెడ, నవంబర్ 16: రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్‌ఎస్ మైనార్టీ జాతీయ నాయకురాలు షేక్ షాహెద అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని వార్డుల్లో ఆమె బీఆర్‌ఎస్ అభ్యర్థి, రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. షాదీ ముబారక్ పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం బీఆర్‌ఎస్ ఒక్కటే అన్నారు. గత పాలకులెవరూ మైనార్టీల సంక్షేమం గురించి పట్టించుకోలేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తూ అండగా నిలిచారని పేర్కొన్నారు. మైనార్టీ గురుకులాలు, మౌజంలకు వేతనలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్ లతీఫ్, హబీబుద్దీన్, ఖైరుణ్ హుస్సేన్, మాచర్ల స్రవంతి, భద్రయ్య, రేఖ లలిత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని కాలనీల్లో వైస్ ప్రిన్సిపాల్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో అన్నివర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాల అమలుకు కేసీఆర్ శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. పానుగోత్ రాంలాల్, కుడితి మహేందర్‌రెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, రేఖా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో సత్యనారాయణరెడ్డి

**బీఆర్‌ఎస్ పాలనలోనే సంక్షేమం**

సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతున్నాయని, ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల అడ్రస్ గల్లంతు అవడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో తానంచర్లకు చెందిన వివిధ పార్టీలకు కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతాంగం, వ్యవసాయ కూలీలు, వ్యాపార వాణిజ్య వేత్తలతో పాటు యువతకు భవిష్యత్ కలిగించేది సీఎం కేసీఆరే అన్నారు. రాష్ట్రంలోని పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు, కుడితి మహేందర్‌రెడ్డి, పానుగోత్ రాంలాల్, తేజావత్ రవీంద్రనాయక్, రమేశ్, శంకర్, సీతా వెంకన్న, పానుగోత్ వెంకన్న పాల్గొన్నారు.

## చిన్నగూడూరులో జోరుగా ఎన్నికల ప్రచారం

చిన్నగూడూరు: మండల కేంద్రంతో పాటు, తుమ్మల చెరువుతండా, ఉగ్గంపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించాయి. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రెడ్యాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చి పోయే నాయకులను నమ్మొద్దని, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో నిత్యా రవిచంద్ర, ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ శారద, మాజీ ఎంపీపీ రాణి, సర్పంచ్ సరస్వతి, నాయకులు దారాసింగ్, చెన్నయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మంజుల